కైరోతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం చేసుకున్నరీతి మాత్రాన అమెరికా పాకిస్తాన్‌కు ఇచ్చే సహాయానికి నిబంధనలువిధించడుతూయనీ కానలుకోడం లేదనీ ఆలాంటి చర్య అమెరికా తీసుకోవలసివస్తుందేమో మరో ప్రశ్నకు పాక్ ఆర్థిక మంత్రి మహ్మద్ షోయబ్ తెలిపాడు.

వర్తమాన సంవత్సర ఎగుమతులు

రు. 6195 కోట్లు దాంటాయని అంచనా

న్యూఢిల్లీ, మార్చి 6

వర్తమాన ఆర్థిక సంవత్సరములో భారతదేశ ఎగుమతులు రు.6195 కోట్ల మేరకు ఉంటాయని ఇదివరకే గత సంవత్సరముకన్నా రు. 55 కోట్లు అధికమని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె.సి. రెడ్డి తమ మంత్రాంగపు పార్లమెంటు సభ్యుల సలహా కమిటి సమావేశములో తెలిపినట్లుల తెలుస్తున్నది వర్తమాన ఆర్థిక సంవత్సరాన్ని కయి నిర్ణయించబడిన దిగుమతుల లక్ష్యం రు. 720 కోటు.

నిధి అతాతత్వపు డా॥ రాజేంద్ర ప్రసాద్ గత నెల 28వ తేదీరాత్రి దివంగతులైనందున భారతదేశము తీరని సంతాపములో మునిగినది. దేశంనేడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో వారి సలహాసహకారాలు ఎంతో అవసరంవున్న ఈతరుణంలో వారి నిర్యాణం మనదేశానికి తీరని లోటునే కల్గించినది. భగవంతుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక యని ఈ సభ వారు భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ సాహిత్య సభవారు తీర్మానించారు.

శ్రీ పురుషోత్తమరెడ్డి పై తీర్మానాన్ని చదివి సభికులకు వినిపించారు.

జనధర్మ సంపాదకులు శ

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నెం. 58/2/1963/ స్టాటరింగ్/ కాజీపేట/9

కాజీపేట స్టేషన్ స్టాటరింగ్ యూనిట్ శాఖకు 1-4-1963 నుండి ప్రారంభించి 3 మాసములకు (ఆలుగడ్డ, వుల్లిగడ్డ 3 మాసములకు మాత్రమే) దిగువ అంశముల సప్లయికి డివిజనల్ సూపరింటెండెంట్ (స్టాటరింగ్) సికింద్రాబాద్, కార్యాలయము నుండి నిర్ణీతఫారము పొంది సీల్డు టెండర్లు పంపించగలరు.

వివరము	కంట్రాక్టు అంచనా విలువ
(1) ముడిపదార్థములు (బియ్యం, పప్పు, గోధుమపిండి)	రు. 86,000/-
(2) మాంసాహార పదార్థములు (గుడ్లు, కోడి, మటన్)	రు. 6,000/-
(3) చేపరి పాత్రిదట్టు (బ్రెడ్, బన్)	రు. 2,500/-
(4) బొగ్గు & వంటచెఱకు	రు. 6,000/-
(5) స్వచ్ఛమైన వెన్న (తినే వేడి, కరుగపెట్టని తెల్లది.)	రు. 2,500/-
(6) పాల్ ద్రవ్యములు.	రు. 2,000/-
(7) ఉల్లిగడ్డ & ఆలుగడ్డ.	రు. 2,000/-

పోస్టుద్వారా టెండర్ ఫారములు కోరేయెడల దేనికి ఫారంలో లేదో అంశముల పేర్కొనుచు పూర్తి పేరు. అడ్రసు యివ్వవలెను. టెండర్లు సీల్డుకవరులో (ముడిపదార్థములకు 3 పెట్టెలో సమూహాలను 3 బాటిళ్ళలో) సమూహాలు పంపవలెను. టెండర్లు 19-3-1963 మధ్యాహ్నం 15-0 గం॥ వరకు తీసుకోబడును. అట్టివాటిని అదేరోజు సా॥ 16-15 గం॥ తెరువబడును. టెండర్ ఫారములు పనిరోజులలో మధ్యాహ్నం 14-0 గం॥ వరకు యివ్వబడును. కోరబడిన డిపాజిట్‌ను 18-3-63 మధ్యాహ్నం 15-0 గం॥ వరకు డివిజనల్ పేమాస్టర్, సికింద్రాబాద్‌కు చెల్లించవలెను.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నెం. 57/3/1963/కేటరింగ్/ ఎస్. సి/41

యూనిఫారంలు ఉతుకుటకు (ఒక సంవత్సరానికి), యీ దిగువ వస్తువులు సికింద్రాబాద్ స్టేషన్‌లో (గ్రాండ్‌టంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్ కార్ సర్వీసుకై 1-4-1963 నుండి ఆరు నెలలపాటు సప్లయి చేయడానికి నిర్ణీత పాత్రలపై టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ ఫారాలపెట్టు రు. 3/- చెల్లించి స్వయంగాగాని పోస్టుద్వారా గాని సికింద్రాబాద్‌లోని డివిజనల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) కార్యాలయం నుండి పొందవచ్చు.

నెం.	వస్తువులు	కంట్రాక్టు విలువ అంచనా
1.	ముడి దినుసులు (బియ్యం, పప్పు, గోధుమలు, పిండి వగైరా)	రు. 85000/-
2.	మాంసాహార దినుసులు (గ్రుడ్లు, కోళ్ళు, మాంసం)	12000/-
3.	బ్రెడ్	8000/-
4.	చార్‌కోల్	8000/-
5.	స్వచ్ఛమైన వెన్న (తెల్లనిది, ఉప్పు కలుపనిది, నేతికి బదులు వాడకానికి)	5000/-
6.	శుద్ధిచేయబడిన పల్లినూనె	25000/-
7.	సర్ఫేడ్ వాటర్స్	1000/-
8.	ఉల్లిపాయలు, ఆలుగడ్డలు (మూడు నెలలకు మాత్రమే)	2000/-

పోస్టుద్వారా టెండర్ ఫారాలు తెప్పించు కోవేట్లయితే పూర్తి పేరు, చిరునామా, ఏయే దినుసులకై టెండర్ ఫారాలు కావలెనో ప్రత్యేకించి పేర్కొనాలి. టెండర్లు సీలుచేయబడిన కవరులో సమూహాలతోసహా (ముడి దినుసులకైతే మూడు పెట్టెలు సీలుచేసిన సీసాల్లో పంపాలి) అందజేయాలి. 18-3-1963 నాడు మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి అదేరోజు 3-15 లకు విప్పబడుతాయి. కార్యాలయాలు పనిచేయు అన్ని రోజులలో మధ్యాహ్నం 2 గంటల వరకూ టెండర్ ఫారాలు యివ్వబడుతాయి. ధరావతు ధనం డివిజనల్ పేమాస్టర్‌చే (సికింద్రాబాద్) 18-3-1963 మధ్యాహ్నం 3 గంటల వరకూ స్వీకరించబడుతుంది.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిబోర్డువారు విద్యుచ్ఛక్తి వాడకము రేట్లలో చేసిన మార్పులను, అంటనగరములలోని విద్యుచ్ఛక్తి వాడకము దారు లందరికీ తనవరి, ఫిబ్రవరి నెల బిల్లులకోసాటు ఇచ్చిన కరపత్రములద్వారా తెలియపరచడమైనది. ఈ రేట్ల మార్పులు 1-3-1963 నుండి అమలులోనికి వచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు 6-12-1962 గెజిట్ పార్టు II మిస్ లేనియస్ నోటిఫికేషన్ ఆఫ్ ఇన్‌టరెస్టు పేజీలు 1417-1472 లయందు ప్రకటించడమైనది.

1-3-1963 నుండి అమలులోనికి వచ్చిన క్రొత్త నిబంధనల ప్రకారము అంటనగరములలోని విద్యుచ్ఛక్తి వాడుకముదారులు ఈ క్రింది మార్పులు గమనించ ప్రార్థన.

(1) ప్రతి నెల ఇచ్చు కరెంటు బిల్లులలో ఇప్పుడు చూపుతున్న విధంగా బకాయిలను (arrears) క్రొత్త రేట్లతో యిచ్చు బిల్లులలో చూపరు.

(2) ఇంతవరకు నడకాలములో బిల్లు మొత్తమును అమకట్టినందుకు ఇచ్చుచున్న డిస్కౌంటు (Discownt) ను క్రొత్త రేట్ల ప్రకారము ఇచ్చు బిల్లులకు వర్తించదు బిల్లులో ఎంత మొత్తమును చూపిన అంక మొత్తమును అమకట్టవలసి యుండును.

(సం) యస్. భవానీ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (అపరేషన్)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి బోర్డు
హైదరాబాద్.

4 వ సంయుక్త వారం
అరుణా ఫిలిమ్స్:

సోమవారవ్రత మహాత్మ్యం

తెలుగు

దర్శకత్వం: ఆర్. యం. కృష్ణస్వామి
సంగీతం: వేణు

తా॥ బాలకృష్ణరావు, బాలకృష్ణ, సత్యబాలాయణ, దేవిక, అడోని లక్ష్మి, అరుణశ్రీ.

కమల్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

శ్రీనివాస్ పిక్చర్స్ ప్యాలెస్ - వరంగల్.

—పూర్ణా పిక్చర్స్ విడుదల

అదనముగా 50 వేలటన్నుల రసాయనిక ఎరువులు

రైతులకు సరఫరా చేయ ప్రభుత్వ పూనిక

న్యూఢిల్లీ, మార్చి 6

వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని ఉద్ధృతం చేయడానికి మూడవ ప్రణాళికా లక్ష్యాన్ని అందుకోడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు చిన్నలోకసభలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ రాం సుభాగ్ సింగ్ వివరించారు.

వ్యవసాయదారులకు సరఫరా చేయడానికి అదనముగా 50 వేల టన్నుల ఎరువులు ప్రభుత్వము కొంటున్నదని వివరించారు.

మధ్యప్రదేశ్‌లో ఈవేడు గోధుమ పంట బాగానే ఉన్నదని సరిపడంట కొన్నిచోట్ల దెబ్బతిన్నదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

మూడవ ప్రణాళిక తొలి సంవత్సరపు వ్యవసాయ ఉత్పత్తుల వివరాలు ప్రభుత్వానికి అందినవని 1962-63 సంవత్సరానికి జూన్, జులై నెలవరకు అందగలవన్నారు.

మంత్రుల్ని సభ్యులు క్రాస్‌పరీక్ష చేయరాదు

సభాపతి మందలింపు

హైదరాబాద్, మార్చి 6

శాసన సభ్యులు క్రాస్ పరీక్షకు నిలబడేందుకు మంత్రులు ఇక్కడ ఉన్నారనుకోరాదని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వేదు పేర్కొన్నారు.

వికలాంగులకు నిరాధారులకు వృద్ధాప్యపు పింఛను పథకము క్రింద ఎంత ఖర్చు చేశారని ప్రశ్నించగా ఆర్థికమంత్రి పరిగా జవాబివ్వ జాలని పరిస్థితిలో ఒకరి తర్వాత ఒకరులేచి సభ్యులు ప్రశ్నలువేయ ప్రారంభించారు. ఈ సందర్భముగా స్పీకర్ రిమార్కు చేశారు.

సభ్యులు సమాచారాన్ని రాబట్టుకొవాలేగాని మంత్రుల విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించరాదని స్పీకర్ అన్నారు.

నిరాధారులైన వయోవృద్ధులకు ఆర్థిక సహాయము ఇవ్వలచాలంటే వయః పరిమితి అర్హత 70 నుండి 65కు తగ్గించబడిందనీ యీ తగ్గింపు సౌకర్యము 1962 జూన్ నుండి అమలు కచ్చిందని ఆర్థికమంత్రి అంతకుపూర్వం ప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు. ఈ వృద్ధాప్యపు పింఛను సౌకర్యం పొందడానికి అర్హతలను సిఫార్సుచేసే అధికారం కలెక్టర్లకు ఇవ్వబడిందన్నారు. పింఛన్ ధనాన్ని మనియార్డర్లద్వారా ప్రభుత్వము అందచేస్తుంది.

పింఛన్ సౌకర్యానికై ప్రస్తుతము బడ్జెటులో 1.75 లక్షలు కేటాయించబడినట్లు కూడా ఆర్థిక మంత్రి చెప్పారు.

కళాశాల విద్యార్థులకు సైనిక శిక్ష

పాట్నా, మార్చి 6

కారిరకముగా అర్హమైన కళాశాల విద్యార్థులందరికీ వచ్చే విద్యా సంవత్సరమునుండి సైనిక శిక్షణ ఇవ్వడానికి ఒక స్కీము దేశవ్యాప్తముగా అమలు పరచబడుతుందని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ తెలిపారు.

శ్రీకె-వి- గంగాధర్‌పై అవిశ్వాస తీర్మానం ఓటమి

నిజామాబాదు, మార్చి 6

నిజామాబాదు పట్టణమున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గంగాధర్ పై అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టుటకు జరిగిన ప్రయత్నము విఫలమైంది.

నేడు అవిశ్వాసతీర్మానప్రతిపాదనను చర్చించుటకు జరిగిన మున్సిపల్ కమిటీ సమావేశానికి ఈ ప్రతిపాదనపై సంతకంచేసిన 17గురిలో ఒక్కరు మాత్రమే హాజరయినారు- దీనిపై ఈ తీర్మానం వీగిపోయినట్లుగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ప్రకటించారు. శ్రీ కె- వి- గంగాధర్ పై అవిశ్వాస ప్రకటనకు ప్రయత్నించబడటము ఇది రెండవ మారు.

దోపిడి దొంగ విశాల్‌సింగ్ హతం

గ్వాలియర్, మార్చి 6

మధ్యప్రదేశ్ పోలీసులు సోమవారం సాయంత్రం ప్రఖ్యాత దోపిడి దొంగ విశాల్ సింగ్‌ను కాల్చిచంపారు.

ఆ విశాల్ సింగ్ బృందం తో పోరాటం సందర్భంగా యీ సంఘటన జరిగింది. ఒక రైఫిల్, 19 తోటాలు, బంగారు నగలు దొరికాయి.

కాశ్మీర్‌లో నమితి వైఫల్యం?

ఇద్దరు కాశ్మీర్ ఎం. పి. ల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 6

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రపు 3 వేల చదరపు మైళ్ళ భూభాగాన్ని రైవాడు ఇచ్చివేస్తూ పాకిస్తాన్ సరిహద్దులో ఒప్పందం చేసుకున్న మీదట జరిగిన కాశ్మీర్ యుద్ధవిరమణ పరిశీలన సమితి పరిశీలకులు కాపలా కాయవలసిన అవసరం ఏమున్నది. ఈ రాష్ట్రాన్ని సమితి యథాతథంగా ఉంచలేకపోయినందువల్ల సమితి పరిశీలకులు కాశ్మీర్‌లో ఉండాల్సిన అవసరంలేదు. వారు ఉపసంహరింపబడటం మంచిది అని ఈ రాష్ట్రపు ఇద్దరు పార్లమెంటు సభ్యులు నాథ్ పై హుస్సేన్ పమ్నాని ఇండియన్ నేషనల్ పార్టీలు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

లక్ష రూపాయల విలువగల ధాన్యం నష్టం

కొత్తపాలెంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, మార్చి 6

నెల్లూరు జిల్లా కొత్తపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో లక్ష రూపాయల విలువగల ఆహార ధాన్యాలు దగ్ధమైపోయాయి.

పెరూలో కొండలుకూలి 16 గురి మృతి

లిమా (పెరూ), మార్చి 6

పెరూలోని పిచిగ్వా, అమేపామా ప్రాంతాల్లో గత రెండు దినాలుగా కొండలు విరిగి పడి భూమి పెళ్ళలు విరిగి పడి మొత్తం 16 గురు చనిపోయారు.

ఇటీవలగా పెరూలో వివరీతంగా వర్షాలు కురిశాయి.

గొడ్డళ్ళతో కొట్టి హత్య

నేరస్తులకు యావజ్జీవ శిక్ష

(గోలకొండ విలేఖరి)

బందరు, మార్చి 6

కృష్ణాజిల్లా విజయవాడ కాలూరా మైదానం పమీపము లోని ఎదురు మూడి గ్రామ నివాసి తుడుముంతల వెంకటేశం అనే వానిని గొడ్డళ్ళతో కొట్టి హత్యచేసిన నేరానికి కొలుసు వెంకటేశం, తుడుముంతల అలమయ్య అను వారికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ జిల్లా జడ్జి ఎం. ఏ. జబ్బార్ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారము 3-8-62 తేదీ ముద్దాయిలతో శిక్ష విధించబడ్డ వారు యిద్దరు మరో నలుగురు కలసి ఈ కేసులో చనిపోయిన వ్యక్తి మరో వ్యక్తి ఆదరిని వెళ్లారని తెలుసుకొని వారు తిరిగివచ్చే దారిలో కాపుకాసి, వారు రాగానే గొడ్డళ్ళతో వారిపైబడి తంపివట్లు, ఆ తరువాత ఆ శవాన్ని అక్కడ ఒక తోటలోని తిమ్మకొనిపోయి బాగులో పూడ్చినట్లు పోలీసులకు తెలిసి నేరం జరిగిన 5 రోజులకు శవాన్ని బయటకు తీయించి పోస్టులో పరీక్షలు చేయబడింది.

శ్రీపడ్డాది సీతారామాంజనేయకవి

రాజకీయ బాధితుడుగా భూమి ఇప్పించాలని శ్రీ తెన్నేటి అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 6

విశాఖపట్నంలో ప్రథమ వాగ్గేయకారుడు, కవి అగు శ్రీ పద్దాది సీతారామాంజనేయులుకు రాజకీయ బాధితుడు కావున కొన్ని ఎకరాల భూమి కేటాయించాల్సిందిగా రెవెన్యూ డెమోక్రాట్ల వాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంనిన్న అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ సీతారామాంజనేయులుకు కావలసిన పరిచయ లేఖ వ్రాసియిచ్చావని వారి అధికారులు డి. సి. సి. నుండి లేఖ తీసుకుని మళ్ళీ తోరాసి కూడా ఆయన ప్రస్తావించారు. అవసర సమయంలో రాజకీయబాధితులకు సహాయంగా ఉండేట్లు భూములను ఇవ్వడానికి నిబంధనలు కూడ సవరించాల్సిందిగా కూడా ఆయన కోరారు.

కర్నూలులో సహకార స్టోర్సు

కర్నూలు, మార్చి 6

ఫిబ్రవరి 28వ తేదీన కర్నూలుపట్టణానికై కేంద్రసహకార హోల్ సేల్ స్టోర్సు రిజిష్టరు చేయబడింది- దీనికి పదిశాఖలు ఏర్పరచబడుతవి.



హైదరాబాద్-ఎ

శుక్రవారం మార్చి 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6.40 అం-వా, 6-45 భక్తి రంజని: దేశభక్తిగీతావళి, 6.55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-10 ప్రస్తుతాంశం, 7-20 గాంధీమార్గము, (విజయవాడ నుండి రిలే) 7-30 శాస్త్రీయ సంగీతము, 7-45 కర్ణాటక్ వ్యాన్: సరోద్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8 8) వి.వి. నీలా రాయ్: వీణ, 9.00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1.00 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు, 1-30 భీమసేన్ జోషీ, కుమార్ గంధర్వ, అమీర్ ఖాన్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ విలరి, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ విలరి, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ ప్రోగ్రాములకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (ఉర్దూ), 7-30 ఉ-వా, 7-45 కర్ణాటక సంగీత కచేరీ. (ముదాను నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 ఒప్పందాలు వాటిక హిందీమాతృశకు తెలుగు: డి. మహీధర్, 9-45 వాటిక (ఉర్దూ), 10-15 రశ్మాకర్ వ్యాన్: సరోద్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

69.42 మీ (8655 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె. 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవరె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవరె, 2-00 వాతావరణ సూచన, ఎన్-శ్రీనివాస శర్మ: వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

80.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వరె. 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 జయభేరి రూపకం, 7-45 హైదరాబాద్ ఎ వరె, 8-45 వి.వి. నీలారాయ్: వీణ, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీ మార్గం, 7-30 అల్లం - కోటేశ్వరరావు: గోటు వాద్యం, 8-00 అం-వా, 8-15 హైదరాబాద్ వరె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి రిలే), 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం 7-30 జయభేరి రూపకం. (హైదరాబాద్ నుండి రిలే), 7-45 సంగీత కచేరీ. (ముదాను నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 (ఢిల్లీ నుండి రిలే), 9-30 నాటిక. హైదరాబాద్ నుండి రిలే) 9-45 అల్లం కోటేశ్వరరావు: గోటు వాద్యం, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సిద్ధిపేట

బస్సు సర్వీసు దుబ్బాక వరకు పొడిగింపు

హైదరాబాదు, మార్చి 6

హైదరాబాదుసిద్ధిపేటలమధ్య నిర్వహించబడుచున్న ఆర్. టి. సి. బస్సు సర్వీసు యీ నెల 6 నుంచి దుబ్బాక వరకు పొడిగించబడినది. తుచియము 6-15లకు హైదరాబాదునుండ బయలుదేరిన బస్సు దుబ్బాకకు పగలు 11-30లకు చేరుతుంది. అక్కడి నుంచి అదేబస్సు మధ్యాహ్నము 12 గంటలకు బయలుదేరి సాయంత్రం 4-50 లకు యిక్కడికి వస్తుంది.

ఓ.పి.రల్హన్ చిత్రం "గెహరా దాగ్"లో రాజేంద్రకుమార్. ఈ చిత్రానికి సంగీతం రవి. మెసర్స్ బాలాజీ పిక్చర్స్‌ద్వారా యీ చిత్రం విడుదలవుతుంది.

'బ్రిటిష్‌వారు పోయినా వారి క్రౌన్ చిహ్నం వదలలేదు'

అసెంబ్లీలో శ్రీవావిలాల ఆక్షేపణ

హైదరాబాద్, మార్చి 6

బ్రిటిష్‌వారు ఇండియాను విడిచి పెట్టివెళ్ళపోయి 1947 నుండి మనం స్వాతంత్ర్యం పొందినప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలనుండి వచ్చే తేళలకు బ్రిటిష్ క్రౌన్ చిహ్నంగల ముద్రలు వాడబడుతూనే ఉన్నాయని నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) పేర్కొన్నారు.

తన ఆక్షేపణకు నిదర్శనముగా అయన గుంటూరు జిల్లా కలెక్టరు కార్యాలయంనుండి బ్రిటిష్ క్రౌన్ చిహ్నంగల లేఖ పంపబడినట్లు తెలిపి ఆలేఖను చూపించారు.

అప్పుడు సభకు అధ్యక్షతవహించిన డిప్యూటీ స్పీకర్ శ్రీరామదేవనాయక్ యీ విషయమై విచారించి సభకు నివేదించాల్సిందిగా రిపెన్యూ మంత్రిని కోరారు.

నెహ్రూ వ్యతిరేక పోస్టర్ల తొలగింపు

లక్నో, మార్చి 6

లక్నోలోని పారిశ్రామికప్రదర్శన మండలి "మాకీ పుకార్" పెవిలియనులో చైనా-ఇండియా సరిహద్దువివాదం పంపించిన నెహ్రూ వ్యతిరేక పోస్టర్లుగా చెప్పబడుతున్న వాటిని తొలగించివేశారు.

18 వ సంయుక్త వారం
జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్ - హైదరాబాద్
8 ఆటలు: 2-45, 6-15, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-45

—విజయ విడుదల

31 మార్చి 1963

తేదీకి మీ జీవితభీమా పట్టాలు పూర్తి చేసినచో 1963 మార్చి 31 వ తేదీ కాలాంతమునకు

నాల్గవ మదింపు ద్వారా

వెల్లడి కాబడిన లాభాలలో పాల్గొనగలవు.

పూర్తి భీమా మొత్తమునకు 1963 మార్చి 31వ తేదీన అమలులో వున్న లాభాలతో గల పట్టాలన్నీ నాల్గవమదింపుద్వారా వెల్లడికాబడిన లాభములో భాగమునకు అర్హత కలిగియుండును.

1963 మార్చి 31వ తేదీకి జీవిత భీమా ప్రతిపాదనలు ఏవయితే అన్ని విధముల పూర్తి అయి పాలసీలుగా పరిగణింపబడుతాయో అవిమాత్రమే బోనసు పొందుటకు అర్హత కలిగియుండును.

మీరు జీవిత భీమా చేయగోరుతారని మాకు పూర్తి విశ్వాసము ఉన్నది. ఇప్పుడే జీవిత భీమా చేయమని మా సలహా. మీరు జీవిత భీమా ప్రతిపాదనలు పంపడం ఆలస్యమైతే, అవి ఆ తేదీలోగా పూర్తికావు. బోనసు పొందే అవకాశం దాటిపోవచ్చు. అందుచేత యిప్పుడే మీ ఏజెంటుని కలుసుకొని, మీరు పంపే ప్రతిపాదనలు ఆ తేదీలోగా అన్నివిధముల పూర్తి అయేలాగున చూడండి. తక్కువ మొత్తమునకు పెయిడప్ చేయబడిన పట్టాలుగాని లేదా 1963 మార్చి 31వ తేదీనగాని అంతకుముందుగాని ఆగిపోయిన పట్టాలుగాని బోనసు నందుకు అర్హత పొందజాలవు.

యిప్పుడే లాభాలతోగల పట్టాలను కొని ఆఖరు తేదీన కష్టపడి తగ్గించండి.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

ASP/LIC-SP-37

థియేటర్లలో క్రిక్కిరిసిపోవుచున్నది.

ప్యాలెస్-హైదరాబాద్
అజంతా-సికింద్రాబాద్

రెండు థియేటర్లలో ప్రతిరోజు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

ఆటల సమయములలో ఎన్నిక 2 తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

అజంతా టాకీసులో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు

గ్రహస్తి (హిందీ)

అతనిద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము...

a జెమినీ పిక్చర్

సంగీతం : రవి
పాటలు : షకీల్
సంభాషణలు : పండిత్ ముఖ్‌రాంశర్మ
దర్శకత్వం : కిషోర్ సాహూ



8 వ సంయుక్త వారం
జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

దర్శకత్వం సి. ఎస్. రావు
సంగీతం: ఘంటసాల

సాగర్ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30.

మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

—ఇండియా విడుదల.

16 వ వారం
ఈగల్ ఫిల్మ్స్

ప్రొఫెసర్

(ఈస్టుమన్ కలర్)

సంగీతం: శంకర్-జైకిషన్.

రాయల్ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30

రాయి టాకీస్ - బోల్లారమ్.

మహబూబ్‌నగర్ స్వర్ణకార సంఘం

మహబూబ్‌నగర్, మార్చి 6

స్థానిక స్వర్ణకారుల సంఘ సభ్యులు శ్రీ కె. వీరభోజయ్య గృహములో శ్రీ పి. బుచ్చయ్య అధ్యక్షతన యీ క్రింద ఉదహరించిన సభ్యులను స్థానిక స్వర్ణకార సంఘానికి ఎన్నుకోవడము జరిగినది. సుమారువందపైగా సభ్యులు హాజరైనారు.

అధ్యక్షులు. కే. వీరభోజయ్య ఉపాధ్యక్షులు. యం. పాపాచారి కార్యదర్శి. కె. వెంకటాచారి సహాయ కార్యదర్శి. కె. సుబ్బయ్య సంయుక్త కార్యదర్శి. టి. సుదర్శనము కోశాధికారి. పి. భీమయ్య సభ్యులు.

టి. రామమూర్తి- యిరుగంటి లక్ష్మయ్య యం. శాలప్ప. పి. వెంకటాచారి, షేఖులు షేన్ సాహెబ్ ప్రభృతులు.

రేపే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

రాజ్ హన్స్ పిక్చర్స్:

మాయాజాలం

(తెలుగు)

(పాటలు, నృత్యములు ఈస్ట్‌మన్ కలర్‌లో)

దర్శకత్వం: బాబుభాయ్‌మిస్త్రీ

సంగీతం: విజయభాస్కర్

తా: రంజన్, చిత్ర, మనోహర్ దేశాయ్, కృష్ణకుమారి, పాల్‌శర్మ, హరుతి, రాధిక:

కమల్ రీగల్ హైదరాబాద్ — రాహత్ హైదరాబాద్ — మనోహర్ ముషీరాబాద్ — నికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్-వరంగల్.

—రామకృష్ణ విడుదల.

రేపే మ॥ 12-15 గం॥ విడుదల

హోమివాడియా సమర్పించు:

రిపోర్టర్ రాజు

వాడియా బ్రదర్స్ ప్రొడక్షన్:

న్యూస్ రిపోర్టర్ జీవితమును చిత్రించిన అత్యద్భుత సాహసోపేతగాథా చిత్రం

హోమి వాడియా నిర్మిత

రీపోర్టర్ రాజు

బసంత్-వాడియా బ్రదర్స్ చిత్ర

తా: ఫిరోజ్‌ఖాన్ అండ్ చిత్రా, జీవన్‌కళ, ఇందిర, మనోరమ, రత్నమాల, మలోచనచటర్జీ.

దర్శకత్వం: ద్వారక ఖోసా.

సంగీతం: ఎస్. మహిందర్.

దీపక్ మహల్ హైదరాబాద్ — అలంకార్ నికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30

—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

Edited printed and published by N. Nrothm Reddy M. A for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)

లేఖావళి

నిర్మల్ టౌన్ దుస్థితి

అయ్యా!

మా నిర్మల్ టౌన్‌లో రోడ్లుబాగు లేవు. మురికినీటివసతులుగూడ సరిగా లేవు. సిటీ మున్సిపాలిటీవారు ఏమాత్రము చర్యతీసుకోరు ఇక్కడి మున్సిపాలిటీలో మాత్రము చాల ధనము నిల్వయున్నట్లు తెలుస్తున్నది. కాని పురపాలక సభ్యులు దానిని సద్వినియోగపర్చడము లేదని ప్రజలు కాపిస్తున్నారు. ఇచటిరోడ్లు దుమ్ముతో అశుభ్రముగా నున్నవి. విద్యుత్తు సరఫరావుంది కాని అది రాత్రులందు వెలిగినను శాంతివిహీనముగా కాన్పించును.

ఇక్కడ ఉన్నత పాఠశాల ఉన్నప్పటికి ఉపాధ్యాయులు సరిగా లేరు. అందులో ఈ సంవత్సరము దానిని హయ్యర్ సెకండరీ స్కూలుగా మార్చారు. స్కూలు వసతులు సరిగా లేవు. తరగతులలో విద్యార్థుల సంఖ్య 70,75 కుపైగా వుంటుంది. హెడ్ మాస్టరు ఎజుకేషనల్ డిపార్టుమెంటుకు టీచర్లను పంపుమని కోరుతున్నప్పటికీ వారుఏమాత్రముశ్రద్ధవహించలేదు. ఉన్నటీచర్లుకూడాట్యూషన్స్ చేశారు. ఇపుడిక్కడి ఉపాధ్యాయుల సంఖ్య 22. ఇక్కడి స్కూళ్ళలో సంవత్సరమునకు ఒకసారి కూడ ఇన్స్పెక్షన్ జరుగదు. కావున ఇకనైనను గ్రామాధికారులు శ్రద్ధవహించి నిర్మల్ గ్రామమును పాఠశాలలను పునరుద్ధరించగలరని కోరిక. ఇట్లు

బుచ్చాగౌడ్

బి.ఎ,ఎల్ ఎల్, బి విర్మల.

దేశరక్షణ - బంగారం

"మానవుడు తనమోస్తరే దేవుడ్ని సృష్టించాడు" అ దేవుడికి బంగారపు గుళ్ళు, గోపురములు, కనకపు సింహాసనాలు, లెక్కకుమీరిన బంగారు ఆభరణాలు యిచ్చాడుటతో కనకమయము చేశాడు దేవుడ్ని, మానవుడు. దైవ విగ్రహాలు కనకాన్ని భుజించవు. అవి దేవాలయాల్లో నిరుపయోగముగా పడివుండటం; తలచు వాటికై దొంగతనాలు జరగటం మనం చూస్తూనే వున్నాం. ఒకవైపున జనంలో అధిక భాగం కూటికి, గుడ్డకు, విద్యకు, కరవైపోయాయాతనలుఅనుభవిస్తూవున్నారు. మరియొకవైపున వారి బాధలను పువళమింప చేయ గలిగిన విలువైన బంగారం నిరుపయోగంగా పడివుండటము విచారకరము. కాబట్టి ప్రభుత్వము కోట్లకొలది రూపాయలు విలువ చేసే దేవాలయాల బంగారాన్ని స్వీకరించి సమాజాభివృద్ధికి, విద్యకు, ప్రజల ఆర్థిక స్వాస్థ్యానికి, కొంతభాగము యుద్ధ కృషికి వినియోగించితే బాగుంటుందని సంఘశ్రేయోభిలాషులు అనుకుంటున్నారు ఈ సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆశ. ఇట్లు

కొల్లి శివరామిరెడ్డి

కలెవరం, (వయా తెవాలి)

జోగిపేట బస్‌స్టాండు

నిర్మాణం కొనసాగింపునకు కలెక్టర్ అనుమతి

జోగిపేట, మార్చి 6

ఈనెల 2 వ తేదీన మెదకుజిల్లా కలక్టరు శ్రీ.ఎస్.శాస్త్రి జోగిపేట బస్సుస్టాండు నిర్మాణానికి అనుమతి నిచ్చారు. బస్సుస్టాండు కుంటలో నిర్మాణము జరుగుచున్నందున కొందరు ఆక్షేపణచేసినందున సుమారు 8 వేల రూపాయలు ఖర్చుయి పిమ్మట నిర్మాణం ఆగిపోయినది. కలక్టరు జోగిపేట పరిస్థితులను తెలుసుకొని నగరాభివృద్ధి దృష్ట్యా బస్‌స్టాండ్ నిర్మాణానికి నిర్ణయించి ఉత్తర్వులిచ్చారు. ఈకృషిలో శ్రీఎస్. లక్ష్మారెడ్డి (డి.సి.సి.కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ లింగారెడ్డి, (పురపాలక సంఘ అధ్యక్షులు) పురపాలక సంఘసభ్యులు శ్రీ ఎస్. చంద్రయ్యఆర్య, శ్రీఅంబటి వెంకటరెడ్డి, శ్రీ కె. కాలింగుండితరులు పూనుకున్నారు. .....

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

ముదిచెన్న, మార్చి 6

పంచాయతీ సమితిబ్లాక్, అమనగల్ ఆధ్వర్యమున ముదిచెన్నగ్రామమునందు రేపు ఫిబ్రవరి నుండి ఐదవ గ్రామసహాయకుల శిక్షణశిబిరము ఏర్పాటుచేయ బడినది. శిబిరమునకు శ్రీ ఎస్. శంకర్‌రావు (మండలాభివృద్ధి అధికారి) ప్రారంభోత్సవము జరిపి శిక్షణలోని ముఖ్యోద్దేశములను ఉద్బోధించుటయేగాక వ్యావసాయికముగా వంచశీల సూత్రములను అన్వయించినచో అభివృద్ధిరంగము అయ్యదముగా నిర్వహింప బడగలదని వక్కాణించిరి. శ్రీయుతులు ఎస్. రాఘవరెడ్డి రాజిరెడ్డి క్రమముగా అధ్యక్షులయిరి. (60) మంది ఈశిబిరమున శిక్షకులైనారు.

శ్రీ కె. బయ్య (గ్రామసేవక్) కృతజ్ఞతతో శిబిరము విజయవంతముగా ముగిసెను.

75 వేల భూములేని కుటుంబాలకు

ప్రభుత్వ బంజర్ల పంపిణీ

631500 ఎకరాలను వినియోగిస్తున్నట్లు

కేంద్ర వ్యవసాయ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రభుత్వ బంజర్లు 631500 ఎకరాలను 75 వేల భూములేనివారి కుటుంబాలకు పంపిణీ చేయజూచినట్లు ప్రభుత్వం తలపోస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ రామ్‌ఖాగ్ సింగ్ వేరు రాజ్యసభలో వెల్లడించారు.

అవాంతర పరిస్థితిదృష్ట్యా పేదవారికి బంజర్ల పంపిణీఅనే ప్రశ్నేలేదని శ్రీ భూపేశ్‌గుప్త ప్రశ్నకాయన జవాబిచ్చారు. తొమ్మిది రాష్ట్రాల్లో బంజర్ల పంపిణీకి పథకాలు సిద్ధమయి పోయాయని మొత్తం 681500 ఎకరాల్లోనూ-75 వేలకుటుంబాలకుఉపాధి కల్పించదలిచామని ఆయన ప్రకటించారు. మిగిలిన రాష్ట్రాలిలో కూడా పథకాలనుస్థిరపరచాల్సిందిగా కేంద్రం కోరుతున్నది.

అవాంతర పరిస్థితివల్ల భూములేని వారికి ప్రభుత్వ బంజర్లనుపంపిణీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అపేక్షించిందా అని ఒకరు ప్రశ్నించగా అలా జరుగలేదనీ యీ విషయమై యిటీవలనే తాను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రితో చర్చించానని డా॥ రామ్‌ఖాగ్ సింగ్ తెలిపారు. భూములేని కార్మికులు స్థిర ఉపాధికయి కేంద్ర పథకాల క్రింద తిరి లక్షలు కేటాయించినట్లు కూడా ఆయన చెప్పారు.

నీతి, క్రమమూ తప్పకుండా మత ప్రచారం

క్రైస్తవ విస్తరణసభలో శ్రీమతి సదాలక్ష్మి సూచన

(మా విలేఖరి)

కర్నూలు, మార్చి 6

"భారతదేశంలోని సమతమయినా సత్యం, అహింస, ధర్మంలాంటి నీతులను ప్రచారంచేసేటప్పుడు ప్రతి మానవుడు తమ తమ మతాల ద్వారా మోక్షానికి వెళ్ళాలనే ప్రచారము చేస్తారు. అలాంటప్పుడు మతాలను యెవరూ వ్యతిరేకించరు" అని మార్చి 8 న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మత విస్తరణ మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్ర దేవాదాయాశాఖ మంత్రిణి శ్రీ మతి టి. ఎస్ సదాలక్ష్మి అన్నారు.

ఈ మహాసభకు శ్రీ ఎ. నోబుల్ వందనం అధ్యక్షత వహించారు. ప్రారంభంలో క్రైస్తవ మతానికి సంబంధించిన ప్రార్థనలు జరుపబడినవి. ఆతర్వాత సంఘాధ్యక్షుడు శ్రీ గాలి రాజరత్నం స్వాగతం తెల్పారు.

క్రైస్తవమతాలుగానిమరేమతాలుగాని తమతమ మతాలను క్రమశిక్షణతో పద్ధతులతో నీతి నియమాలతో ప్రచారము చేసుకోవాలి- మతాలనిధిపరత మతాలను మలినము చేయరాదు- నేను క్రైస్తవమతానికి వ్యతిరేకినికాదు- క్రైస్తవమతాన్ని గ్రామ గ్రామం, వాడ వాడ ప్రచారం చేయండి-అయితే క్రమం తప్పకుండా చేయాలి-అందుకే నేనిచ్చిన పరిధిలో ప్రచారము విషయంలో న్యాయ బద్ధముగా ప్రవర్తించాలి అన్నామని శ్రీ మతి సదాలక్ష్మి తెలిపారు.

తర్వాత డా. రాజేంద్రప్రసాదు మరణాని పై సభసంతాపం తెలిపినది-

ప్రారంభములో శ్రీ జేమ్సు డి-బాక్ అలిండియా క్రైస్తవ మత ప్రచార సంఘ ప్రచార కార్యదర్శి మాట్లాడినారు- శ్రీ గాలి రాజరత్నం వందనసమర్పణం చేశారు.

ఇండియాకు అమెరికా సైనిక సహాయం

అపదలో మిత్రులు అనుకోవటమేనని టాల్బాట్ వివరణ

వాషింగ్టన్, మార్చి 6

ఇండియా తనమీద జరిగిన చాడీని ఎదుర్కొనేటందుకు మిత్రరాజ్యంగా అమెరికా సైనిక సహాయము చేసింది కాని ఇండియాను సైనిక సంధుల్లో చేర్చుకొందామని కాదు, అనిఅమెరికా ప్రభుత్వం అధికారి ఒకరు సోమవారమువాడు చెప్పారు.

సోమవారము ప్రసారమయిన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో, అమెరికా విదేశాంగ శాఖలో సమీప ప్రాచ్యం, దక్షిణాసియా వ్యవహారాలు చూచే అసిస్టెంటు సెక్రటరీఫిలిప్స్ టాల్బాట్ భారత ప్రజాస్వామిక వ్యవస్థలు కమ్యూనిస్టు చైనాకంటె "బలమైన దాడులనే" ఎదుర్కొనవలసి వచ్చిందన్నాడు. ఇండియా ప్రస్తుతసమస్యలను ఎదుర్కొనటానికి తగినంతగా ప్రజాస్వామిక విధానాలు బలపడాలని ఆయన భావించాడు.

అమెరికా ఇండియాకు చేస్తున్న సైనికసహాయం గురించి అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా టాల్బాట్ భారత ప్రభుత్వముచేసిన విజ్ఞప్తులను, ముఖ్యముగా సైనిక సహాయానికి సంబంధించిన వాటిని, అమెరికా పాటించితగు సహాయం చేసిందని అమెరికారక్షణ జెట్ విమానాలు ఇండియాకు సైనిక సామగ్రిని 80 సార్లు చేరవేసినవనీ ఇండియాలో యుద్ధ ప్రాంతాలకు సైనిక సరఫరాలను అమెరికన్ రవాణా విమానాలు చేరవేస్తున్నవనీ పౌరులద్వారా సైనిక సరఫరాలు ఇండియాకు ఇంకా చేరుతూనే ఉన్నవనీ అన్నారు. "ఇండియాకుఅమెరికా ఇంకా ఎక్కువ సైనికసహాయముచేసే విషయం ఇక జరుగగల పరిశీలనలను బట్టి చర్చలనుబట్టి ఉంటుందని ఆయన పేర్కొన్నాడు.

ఇండియాలో "ప్రజాస్వామ్యఉద్యమం ఆరోగ్యవంతంగా సాగుతున్నది" అనీ, ఈఉద్యమం "ఇండియాలో బాగా వేరూనిందనీ" కూడా టాల్బాట్ అన్నారు. ఇండియా తన ప్రజాస్వామికపద్ధతిని కొనసాగించగలదనటానికి అక్కడ జరిగిన స్వేచ్ఛాయుత ఎన్నికలు, రాజకీయ కార్యకలాపాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనటం ప్రబల కారణాలని ఆయన పేర్కొనడం జరిగింది.

కాశ్మీర్ తగాయిదా విషయంలో ఇండియా-పాకిస్తాన్ సంప్రదింపులను గురించి అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా టాల్బాట్ అవి విజయవంతమవుతవని తాము ఆశిస్తున్నామని, అయితే "ఆ తగాయిదా అంత మంచిగా తేలిపోయేది కాదు" అని అన్నాడు. ఈ ఉభయదేశాలు తమ మధ్యగల అత్యంత ప్రధానమైన సమస్యలను పరిష్కరించుకొనటానికి వాటి పాయశ్చిత్తాలాపయ



హైదరాబాద్‌లో గౌలిగూడాలో

కొత్తగా ఏర్పాటు చేయబడిన టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి కేంద్రి రవాణా, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ మార్చి 8 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

పశ్చిమ బొంబాయిలో అగ్ని ప్రమాదం

బొంబాయి, మార్చి 6

పశ్చిమ బొంబాయిలోని ఒక శాలనిలో మొన్న అగ్ని ప్రమాదము జరిగి వెయ్యి పాకలు దగ్ధమవడంపై మహారాష్ట్ర శాసన సభలోయాయి దాతీర్మానాన్ని ప్రతిపాదించదలువుగా స్పీకర్ అనుమతి నిరాకరించారు. యీ అగ్ని ప్రమాదములో 5 వేల మంది నిరాశ్రయులయినారు.

అఖిలభారతవ్యవసాయ పనిముట్లు పోటీ

ఉత్తరప్రదేశ్ వర్క్‌షాపుకు బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 6

దేశంలో మేలైన వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తినిప్రోత్సహించదలచినై పశువులచే లాగబడేవీ, లేదా చేతితో ఉపయోగింప గలిగే పనిముట్లకు సువర్ణపతకము, నగదు బహుమతులు ఇచ్చే ఉద్దేశంతో న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఇటీవల ఒక అఖిల భారత పోటీని నిర్వహించింది, ఈ పోటీకి వచ్చిన వాటిలో పశువులు లాగగలిగేదేవీ సువర్ణ పతకమునకూ, రూ 3,000 ప్రథమబహుమానమునకూ అర్హమైనవిగా లేవు. రెండవ బహుమానమురూ2,000/-బుఅక్కొన్లోని ప్రభుత్వ వ్యవసాయ వర్క్‌షాపుకు "సింగ్ ప్రత్యుగోల"ను తయారు చేసినందుకు ఇవ్వదమైనది.

"సింగ్ ప్రత్యుగోల" సులభతరమైన పనిముట్టు దీనికి మూడు కోలలు వుంటాయి. ఇవి మూడు కలిపి ఆతక ఇది వుంటాయి. కోలలు అరఅంగుళం చదరపు ఉక్కుతో చేయబడి, వాటి కొనలు పదును తేలివుండక కదగొట్టబడి వుంటాయి. దీనికి పొడుగాటి చేతి పిడివుండడంవల్ల మనిషినిలబడే దీనితో పనిచేయవచ్చు. ఇది సులభతరమైన పనిముట్టు కాబట్టిరైతులు, తోటపనివారు దీనిని ఎంతో అభిమానపడి ఉపయోగిస్తారు. (ఐ. సి. ఎ. ఆర్.)

రాష్ట్రంలో చేనేత పరిశ్రమపై ఆధారపడినవారు 22న్నర లక్షల మంది

--కాని కేంద్రం కేటాయింపు మాత్రం మద్రాసుకన్న తక్కువ

హైదరాబాద్, మార్చి 6

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవించేవారు 22.5 లక్షల మంది ఉన్నారనీ సహకార రంగంలోని మగ్గాలపై ఆధారపడినవారు 12.90 లక్షలవరకూ ఉన్నారనీ నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

ప్రతి చేనేత సహకార సంఘానికి పటా కేంద్రం ఇస్తున్న ధనమొత్తం. ఆ ధనం మద్రాసు రాష్ట్రంలో ఇచ్చే మొత్తంకన్నా తక్కువా అని వేయబడిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ లక్ష్మీనరసయ్య సొసైటీల సంఖ్య ఆధారంగా చేనేత పరిశ్రమాభివృద్ధికి కేంద్రం సహాయం చేయదన్నారు. మూడో పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం 540 లక్షలు స్థిరపరచిందని మద్రాసు రాష్ట్రానికి 800 లక్షలు కేటాయించబడిందని ఆయన వివరించారు.

మద్రాసు రాష్ట్రంలో చేనేత పరిశ్రమ స్థాయిలోనేఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమకూ దాదాపుగదనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తంమీదరాష్ట్రమూడో ప్రణాళిక అంగీకృత పరిమితులోచబడి కేటాయింపును పెంచించదలిచినదని పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం తాము కాదించిన కేటాయింపును తిరిగి పరిశీలించేందుకు సాధ్యపడదని తెలిపిందట.

హైదరాబాదులో హయ్యర్ టెక్నాలజీ సంస్థ

హైదరాబాదులో హయ్యర్ టెక్నాలజీ సంస్థను స్థాపించాలన్నదిగా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిందని విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు జవాబుగా తెలిపారు. ఈ విషయం ఇంకా ప్రాథమిక స్థాయిలోనే ఉన్నందున 63-64 లో ఈ కోర్సు ప్రారంభించే అవకాశంలేదన్నారు. అయితే మూడో ప్రణాళిక కాలంలో నైనా యీ పథకానికి అవకాశం ఉంటుందో లేదో కాను చెప్పలేనని విద్యా మంత్రి ప్రస్తావించారు. ఖమ్మం మెదక్, నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పాలిటెక్నిక్‌లు లేవని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్ర గ్రంథాలయ సంఘ స్వర్ణోత్సవ సంరంభం

హైదరాబాద్, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సమావేశం ఫిబ్రవరి 24, 26 తేదీల్లో సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతన ఇక్కడజరిగి సంఘ యావజ్జీవ సభ్యులు శ్రీ పిడికిటి సీతారామయ్య ఆకస్మిక మరణమునకు సంతాపమును ప్రకటించినది.

81 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను 1968 మే 6,7,8 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లాలో జరుపుటకు నిర్ణయిస్తూదీనికి అధ్యక్షులుగా శ్రీకోదాటి నారాయణరావును ఎన్నుకొన్నారు. డాక్టరు బెజవాడగోపాలరెడ్డిగారి, డాక్టరు బూరుగుపల్లి రామకృష్ణారావును మహాసభ ప్రారంభకులుగ ఆహ్వానించుటకు తీర్మానించుకొన్నారు. శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, జయంతి రామలక్ష్మణమూర్తులను శ్రీయుతులుపాలూరి ఆదిశేషుడు, పమ్మి పోమేశ్వర శర్మలను శ్రీయుతులు పి.యస్. పట్టాభి, వెలగా వెంకటప్పయ్యలను వరుసగా ప్రచారశాఖ సమావేశము నకు, వయోజన విద్యాశాఖ సమావేశమునకు నిర్వహణశాఖ సమావేశమునకు అధ్యక్షులుగా కార్యదర్శులుగ నిర్ణయించినారు. ఆహ్వాన సంఘం వగైరాల యేర్పాట్లను చూచుటకై శ్రీకలిదిండి నరసింహరాజు సమావేశకర్తగా ఉపసంఘాన్ని యేర్పరచినారు.

సంఘ స్వర్ణోత్సవాల ప్రారంభకార్యక్రమాన్ని విజయవాడలో ఏప్రిల్ 8, 9 10 తేదీలలో నిర్వహించుటకు నిర్ణయిస్తూ వివరాలను స్థానిక కమిటీవారితో సంప్రదించి నిర్ణయించుటకు కార్యదర్శి కధికారమిచ్చినారు.

ఒక్కొక్క జిల్లాలో వసూలయ్యే స్వర్ణోత్సవ నిధిలో ఒకభాగము స్థానిక కార్యక్రమంనిమిత్తం ఒకభాగం కేంద్ర కార్యక్రమం నిమిత్తం ఒక భాగం స్వర్ణోత్సవముల పరిమరణల నిమిత్తం వినియోగించుటకు నిర్ణయిస్తూమా తీర్మానాలు చేసినారు.

కీ. శే. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి జీవితచరిత్రను సిద్ధపరచుటకు శ్రీ మాదల వీరభద్రరావును కోరుచు, విషయసేకరణ వగైరాలకగు ఖర్చులను సంఘం భరించుటకు తీర్మానించినారు.

వేరుసెనగ విత్తు వాయిదా

వ్యాపారానికిగాను హైదరాబాదు ఆయిల్స్-సీడ్స్ ఎక్స్‌ఛేంజి (లిమిటెడ్) గుర్తింపబడినది.

ప్రకటన

ఇందుమూలమున సమస్త అనులక తెలియజేయునదేమనగా కాండూరు వాస్తవ్యులు బంటూరం వీరవంగప్ప కుమారుడు గుండప్పకు 27-6-1961 తేదీన ప్రదానయిచ్చిన ముఖ్త్యార్ నామాను 2-8-1968 తేదీన రిజిస్టర్ ఆఫీసులో రద్దుచేసియున్నాను. కనుక నాకు సంబంధించిన అన్ని వ్యవహారములకు ఆయనకు ఎట్టి హక్కులేదు. కావరవున ఆయన జరిపే ఎట్టి వ్యవహారములకు నేను బాధ్యుడను కాను.

ఇట్లు

దరిమీది గౌరప్ప

తండ్రి: చిన్న, కాండూరు

హైదరాబాద్ (జిల్లా)

నేటి రాత్రి

నవీన చిత్రా వారి:

సవతి కొడుకు

(తెలుగు)

దర్శకత్వం: వై. రంగారావు

సంగీతం: టి.వి. రాజు & సి.హెచ్. సత్యం

తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, సి. ఎస్. ఆర్. జానకి, గిరిజ, శాంతి, హేమలత, లీల, బాలకృష్ణ, వంగర.

దిల్‌షాద్- హైదరాబాద్

రాజేశ్వర్- నికింద్రాబాద్

రెండు థియేటర్లలో 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం.

మార్కండేయ-వరంగల్

—ఎస్. ఎస్. ఎ పి. విడుదల.

6-3-1968 తేదీ గోలకొండ పత్రిక 4వ పేజీలో ప్రకటింపబడిన నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ వారి ప్రకటనలో అయిటెమ్ నెం. 6 గా ఈ క్రింది విషయమును చేర్చుకొనవలసినది.

(6) విరమించుచున్న ఆడిటర్లు మెసర్స్: యస్. బి. బిల్ మోరియా అండ్ కం. వారిని 1966 సం॥ కంపెనీల అక్టయొక్క 619 (3) సూత్రము ప్రకారము 1967 సం॥ అక్టోబరు 1 తేదీనుండి 1968 సం॥ సెప్టెంబరు 30వ తేదీతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన లెక్కలను తనఖీచేసి, ఆడిట్ చేయుటకుగాను కంపెనీ స్టాట్యుటరీ ఆడిటర్లుగా నియమించుటకు కేంద్ర ప్రభుత్వమునకు సిఫారసు చేయబడినది. ఇందుకుగాను సదరు కంపెనీవారు. 12000/- (పన్నెండు వేల రూపాయలు) ప్రతిఫలమున్నూ మరియు కంపెనీ డైరెక్టర్లచే అంగీకరింపబడిన ప్రకారము ట్రావెలింగ్ అండ్ ఇతర ఖర్చులన్నూ ఇచ్చుటకు నిర్ణయించబడినది.

నోటు:- కంపెనీ లెక్కల విషయమై భారత ప్రభుత్వపు కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వారి వ్యాఖ్యానములు యింతవరకు రాలేదు. అవి వచ్చిన వెంటనే కంపెనీ సభ్యులకు పంపబడును.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

అమ్మకపు ప్రకటన

దారుల్ షఫాయందుగల హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయమునందు 18-3-1968 తేదీ ఉ॥ 11-00 గంటలకు మరియు దర్శిలా రోజులలో (గవర్నమెంటు సెలవులు మినహా) జరుగు వేలంపాటలో 1968-69 సంవత్సరమునకు గాను మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన మార్కెట్లు, కసాయి ఇండ్లలో పన్ను వసూలు చేయు అధికారము అమ్మబడును. డిపాజిట్టు, సాల్వెన్సి సర్టిఫికెట్లు మొదలగు ఇతర విషయముల వివరములను కార్యాలయము పనిచేయు వేళలయందు మార్కెట్ అండ్ లైసెన్స్ సెక్షన్‌నుండి పొందగలరు.

సం॥ × × ×

కమిషనర్ కరపున

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్.

రేపే మ॥ 12-15 నుండి ప్రారంభం

ముకుల్ మూవీస్ సమర్పించు:

షేర్ ఖాన్

(5,000 అడుగులు ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: రాధాకాంత్

సంగీతం: ఎస్. ఎమ్. త్రిపాఠి

తా॥ కుమ్‌కుమ్, కమల్‌జీత్, వీణ, తబసుం, ఉల్లాస్, సుందర్ అయంగార్

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాద్ — మినర్వా నికింద్రాబాద్

రెండు థియేటర్లలో మార్చి 8, 9 10 తేదీలు 4 ఆటలు: ఉ॥ 12-15, 3-30, 6-30 9-30

మరియు లిబర్టీ - బాంబేడ్ — సిటీ- రాయచూర్

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ విడుదల